## సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా కల్పిస్తున్న జగన్ : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త



రాష్ట్రంలోని పేద కుటుంబాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 16వ వార్డు లో కౌన్సిలర్ మోపూరు రేవతి , వైసిపి నాయకులు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డులో ఆయన పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలకున్న సమస్యలపై ఆయన ఆరా తీశారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు లబ్ధి పొందని ప్రజలు ఉంటే తన దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేసేందుకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 24 వేల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశా మన్నారు. ఇంటి నిర్మాణం కోసం అదనంగా 70 వేల రూపాయలు తమకు భారం అవుతుందని లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తేగా స్పందించిన ఆయన 35 వేలకే ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా నేరుగా నగదును మహిళల ఖాతాలలో జమ చేసే సంగతి ని గుర్తు చేస్తూ కొంతమేరకు లబ్ధిదారుడు డబ్బును పెట్టుకుంటే ఇంటి నిర్మాణం అన్ని వసతులతో నిర్మించవచ్చని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష కమల్ భాష సత్యం, జిలాని, వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ ఆచారి కాలనీ శివారెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## రూ. 29.84లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ఎర్రగుంట్ల అక్టోబర్ 25, ప్రభాతవార్త



జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన 38 మంది బాధితులకు 29.84 లక్షల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం ఎర్రగుంట్ల పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో బాధితులకు జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా బాధపడుతూ ఎక్కువ ఖర్చు పెట్టుకోలేని బాధితులకు సీఎం సహాయ నిధి ఒక వరమని మూలం సురేంద్రనాథ్రెడ్డి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## విరూపాక్షేశ్వర స్వామి దేవాలయంలో పూజలు, హోమాలు

పెద్ద తిప్ప సముద్రం అక్టోబర్ 25, ప్రభాతవార్త

తంబళ్లపల్లి నియోజకవర్గంలోని మండల కేంద్రమైన పీటీఎంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత విరూపాక్షేశ్వర స్వామి దేవాలయంలో సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో శుభకృతనామ సం, కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అమ్మవారికి పూజలు, ప్రత్యేక హోమాలు, కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆలయ నిర్వాహకులు సనగరం పట్టాభిరామయ్య మాట్లాడుతూ ఈ నెల 31న మొదటి సోమవారం నాడు ఉదయం ఏకవార రుద్రాభిషేకం, రుద్ర హోమం, అలాగే సాయంత్రం కార్తీక దీనోత్సవం, తీర్థప్రసాదాల వినియోగం, వచ్చే నెల 4వ తేదీన శుక్రవారం ఉదయం తులసీ దామోదర పూజలు, ధాత్రి హోమం, సాయంత్రం అమ్మవారికి లక్ష్మీ అలంకరణతో పాటు నవంబర్ నెలలో 7వ తేదీ నుండి 14వ తేదీల వరకు కార్తీక దీనోత్సవాల పూజలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పీటీఎం మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు, హోమాలు జరుగుతాయని, అమ్మవారికి ప్రత్యేకంగా వివిధ పుష్పాలతో అలంకరణతో ముస్తాబు చేస్తామని, అక్కడ చేరిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆలయ నిర్వాహకులు సనగరం పట్టాభిరామయ్య తెలిపారు.

## పీటీఎం మండలంలో దీపావళి వేడుకలు

పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ప్రతి ఏటా జరిగే దీపావళి పండుగ వేడుకలను మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రోజున ప్రజలు భక్తిశ్రద్ధలతో మండల కేంద్రమైన పీటీఎంతో పాటు వివిధ గ్రామాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దీపావళి సంబరాలు చేసుకుంటూ తమ ఇళ్ల వద్ద చిన్నారులు, పిల్లలు, కుటుంబసభ్యులతో కలసి టపాకాయలు, బాణాసంచా పేల్చారు. అనంతరం తమ ఇళ్ల ముందు దీపాలను వెలిగించి తమ మొక్కులను తీర్చుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా పీటీఎంలో శివాలయంలో అక్కడున్న ఆలయ సేవకులకు సనగరం పట్టాభిరామయ్య మిఠాయిలు పంపిణీ చేశారు. మండలం లోని బూర్లపల్లి, టి.సదుం, కందుకూరు, కమ్మచెరువు, బూచిపల్లి, మల్లెల, రాపూరివారిపల్లి, చెన్నరాయునిపల్లి, మద్దయ్యగారిపల్లి, అంకిరెడ్డిపల్లి, రంగ సముద్రం, నవాబుకోట, వివిధ గ్రామాల్లో దీపావళి పండుగ వేడుకలను ఘనంగా ప్రజలు జరుపుకున్నారు.

## కిడ్నాపర్లు తిరుగుతున్నారు జాగ్రత్త

పెద్దమండ్యం అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలో ఇతరరాష్ట్రాలు యుపి,గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుండి వ్యాపారం నిమిత్తం మనరాష్ట్రంలో తిరుగుతున్నారు. వీరు చిన్నపిల్లలను కిడ్నాప్ చేసి మత్తుమందుఇచ్చి అవయవాలు కండ్లు, గుండె, కిడ్నీలు అమ్ము కుంటున్నట్లు తెలిసింది. వీరు ద్విచక్రవాహనాల్లో, ఉలన్ రగ్గులు బట్టలు, గృహోపకరణాలు వేసుకుని వీధుల్లో తిరుగుతూ అమ్ముతుంటారు. ఒంటరిగా కనపడినా వస్తువులు అమ్మే సమయంలో ఇంటిలో చుట్టుప్రక్కల ఎవరూలేని సమయంలో మహిళలుకాని,వృద్దులు ఉన్నావారిని చంపి బంగారు. డబ్బులు దోచుకుంటున్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనపడినా, పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐవెంకటేష్‌కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు టీవల కర్ణాటకలో జరిగింది కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లలను ఒంటరిగా బయటకు ఇతరప్రాంతాలకు పంపకూడదని పోలీసలు హెచ్చరిస్తున్నారు.

## ప్రతి ఒక్కరికి విద్య అవసరం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 25, ప్రభాతవార్త:



నగరంలోని అల్మాస్‌పేటలోని సిరాజుల్ ఉలూమ్ అరబ్బీ మదరసకు మైక్ సెట్ వితరణ చేశా రు. మైక్‌సెట్ దాత మస్తాన్ వాలి వీధి ఖలీల్ నర్సిం గ్ హోం గల్లీలో ఉండే మొబైల్ షాప్ యజ మాని మున్నా ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో పిల్లలు మంచి మార్గంలో నడవాలంటే విద్య చాలా అవసరమన్నారు. క్రమ శిక్షణతో మదరసాలో పిల్లలకు విద్య అలవడుతుంది. కార్యక్రమంలో సిరాజుల్ ఉలూమ్ వ్యవ స్థాపకులు హజ్రత్ మౌలానా మౌల్వీ భక్తి ఆర్‌సాహెబ్ ఆరీఫ్ బాషా విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ శరణాలయంలో దీపావళి సంబరాలు

కడప ఏడురోడ్లు, అక్టోబరు 25, ప్రభాతవార్త:



నగరంలోని కోఆపరేటివ్ కాలనీలో ఉన్న శ్రీ సాయిబాబా అనాథ శరణాలయంలోని విద్యార్థుల మధ్య సీఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సీఆర్ఐ సునీల్, జయంత్ ఆధ్వర్యంలో టపాసుల కిట్లను పంపిణీ చేసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సీఆర్ఐ సునీల్, జయంత్ మాట్లాడుతూ తమ తండ్రి సీఆర్ఐ సుబ్బారెడ్డిని ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సభ్యులు గణేష్, గోవిందు, మోక్షజ్ఞ, సాయిహితేష్ పాల్గొన్నారు.

## ఉల్లికి కనీస మద్దతు ధర కల్పించి మార్క్‌ఫెడ్‌ద్వారా కొనుగోలు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

మైదుకూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త



రైతులు పండించిన ఉల్లి పంటకు కనీస మద్దతు ధర క్వింటకు 2500 ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతు లకు నష్టపరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి.చంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మైదుకూరు మండలం కృష్ణాపురం, తిమ్మాయపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో ఉల్లి రైతులు పండించిన పంటను కల్లాలలో వద్దకు వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కడప జిల్లాలో ఎక్కువగా ఎర్రగడ్డ (ఉల్లిపంట) వేశారని అయితే ఉల్లి ధర క్వింట కు 400 నుండి 600 ఉందని దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు తాడేపల్లిగూడెం, కోయంబేడు మార్కెట్ వారు ఎర్రగడ్డలు మార్కెట్కు తీసుకు రావద్దని కనీసం రవాణాచార్జీలు కూడా రావని కోరుతున్నారు ఉల్లికి కనీసం మద్దతు ధర 2500 ప్రభుత్వం ప్రకటించి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల వద్ద కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉల్లి సాగు చేసి పంట పండించాలంటే దాదాపు 100 నుంచి 120 రోజులు సమయం పడుతుందని సేద్యం, విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కూలి రేట్లు అన్ని విపరీతంగా పెరిగాయని రైతులు అప్పు చేసి కనీసం ఎకరాకు 50వేల నుంచి 70 వేల రూపాయలు పంట సాగుకు ఖర్చు చేశారన్నారు కనీసం పెట్టుబడి వచ్చే పరిస్థితి కూడా లేదని అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉందన్నారు ఈ ఖరీఫ్ లో వానలు లేక తెగుళ్లు అధికంగా రావడంతో పంట దిగుబడి కూడా తగ్గుతుందని కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి రైతుకు లేదని, ఎడతెరపి లేని వర్షాల వల్ల చేతికొచ్చిన పంట చేతిలోనే ఉండిపోయిందన్నారు. తక్షణమే ప్రభుత్వం కనీసం మద్దతు ధర ప్రకటించాలని కోరారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ మైదుకూరు ఏరియా కార్యదర్శి పి శ్రీరాములు, సహాయ కార్యదర్శి ఏ.వి.శివరామ్, షావలి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిలుంగారి పుల్లయ్య రామాంజనేయులు, పీరయ్య, పి.వి రమణ రైతులు పాల్గొన్నారు

## భారీగా మామూళ్లు అందుకున్న అధికార యంత్రాంగం

– మూడు రెట్లు అధిక ధరలతో వినియోగదారులపై పిడుగుపాటు

– రైల్వేకోడూరు నియోజకవర్గంలో 200 అంగళ్లు

ఓబులవారిపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:

దీపావళి వెలుగు దుకాణాల అనుమతికి అధికార యంత్రాంగం భారీగా మామూళ్లు తీసుకొని దుకాణాలకు అనుమతి ఇచ్చినట్లు పలువురు దుకాణాల యజమానులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక్కో దుకాణానికి రూ.60 వేలు ఖర్చు వస్తోందని విశ్వసనీయంగా అనుమతి దారులు చెప్పుకొచ్చారు. టపాసుల అంగళ్ల అనుమతులలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు. నిబంధనలకు భిన్నంగా విక్రయాలు జరపడంతో పాటు ఒక్క రేటుకు 3 రెట్లు అధిక ధర టపాసులు విక్రయించి వినియోగదారులపై పిడుగు పాటు పడేలా ధరలు ఆకాశాన్ని అంటాయన్న విమర్శలు లేకపోలేదు. వీటిని నిరోధించాల్సి న అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో అంగడికి రూ.60వేలు ఖర్చు రావడం రైల్వే కోడూరు నియోజకవర్గంలోని వందకు పైగా టపాకాయల దుకాణాలకు అనుమతులు పొందారు. ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి మండలాల్లోనూ ఇదే తంతు సాగినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక శాఖకు రూ.5 నుంచి 10వేలు, పోలీసు శాఖకు రూ.8వేల నుంచి రూ.15వేలు, రెవెన్యూశాఖ రూ.5వేల నుంచి రూ.8వేలు, రెవెన్యూ డివిజనల్ శాఖకు రూ.5వేల నుంచి రూ.8వేల దుకాణాల అనుమతి పొందిన వ్యాపారులు ముడుపులు అందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కంచే చేను మేసినట్లు వీటిని పర్యవేక్షించి అవినీతిని అరికట్టాల్సి న అధికారులే అవినీతికి పాల్పడడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కొరఢా ఝుళిపించాలని కోరుతున్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

కడప, అక్టోబరు 25, ప్రభాతవార్త:



కమలాపురం మండలం సి.రాజుపాళెం గ్రామ సమీపంలో మంగళవారం జూదమాడుతున్న ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు కమలాపురం ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. వారి వివరాల మేరకు ముందుగా రాబడిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 11,320 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## తిరుమల మహా పాదయాత్రను విజయవంతం చేయండి

నందలూరు, అక్టోబరు 25

ప్రభాతవార్త



నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం ప్రాంగణం నందు ఉమ్మడి జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 20వ తిరుమల మహా పాదయాత్ర గోడపత్రాలను వైసిపి మండల కన్వీనర్ గోపిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు 18న తిరుమల మహాపాదయాత్ర ప్రారంభమవుతుందని, కావున శ్రీవారి భక్తులు ఈ మహా పాదయాత్రలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అరిగెల సౌమిత్రి, నల్లతిమ్మాయపల్లె సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి, జడ్పిటిసి గడికోట ఉషాసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు అజీజ్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, గంపా సుధాకర్, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డి, చల్లా నాగేంద్ర, బుంధు మల్లికార్జునరెడ్డి, సుధాకర్, అరిగె హరిబాబు, అరిగె మణి, పుత్తా శంకర్, ఎంప్లాయిస్ న్యాక్ రాష్ట్ర అధ్యక్షుడు శంకరయ్య, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్సర్ మరణం ఆల్‌మేవాకు తీరని లోటు

– ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు డా.ఫారూఖ్

కడప ఏడురోడ్లు, అక్టోబరు 25, ప్రభాతవార్త:



ఆల్ మేవా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ ఉద్యోగుల సమస్యలపై ఎనలేని కృషి చేస్తూ ఇటీవల హఠాన్మరణం పొందిన అప్సర్ బాషా మృతి సంఘానికి తీరని లోటని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు డా.ఫారూక్ అన్నారు. స్థానిక రవీంద్రనగర్‌లో జిల్లా అధ్యక్షుడు పీఎం జలీల్‌ఖాన్ అధ్యక్షతన సంస్కరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.ఫారూక్ మాట్లాడుతూ అప్సర్ బాషా ఆల్ మేవాకే కాకుండా చాలా మైనార్టీ సంఘాలకు తన సేవలను అందిస్తూ వస్తున్నారని కొనియాడారు. సభాధ్యక్షులు జలీల్‌ఖాన్ మాట్లాడుతూ ఆల్ మేవా అప్సర్ కుటుంబానికి వెన్నంటే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర నాయకులు హబీబుల్లా, ఫక్రుద్దీన్, వైఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నజీర్‌బాషా, జిల్లా నాయకులు ఇలియాస్ బాషా, గౌస్‌పీర్, అల్లామాలిక్, అజీజ్, సర్దార్, జావీద్, గుల్లుసాహెబ్, అబుల్‌వహా పాల్గొన్నారు.

## చెత్త పన్నుపై పోరాటానికి కాంగ్రెస్ మద్దతు

కడప ఏడురోడ్లు, అక్టోబరు 25, ప్రభాతవార్త:



నగరంలో చెత్త పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 27వ తేదిన కడప ప్రెస్‌క్లబ్‌లో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేశ్‌లను కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరపత్రం ఇచ్చి ఆహ్వానిస్తున్నట్లు సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్, చెత్త పన్ను పోరాట కమిటీ కన్వీనర్ చంద్రారెడ్డి, సీపీఎం నగర కమిటీ సభ్యులు మహ బూబ్‌తార ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పన్నుల భారాన్ని పెద్ద ఎత్తున ప్రజల మీద మోపు తోందన్నారు. ఈ భారాల కారనంగా పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజానీకం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు.

## పంచాలమర్రి పాఠశాల అందరికీ ఆదర్శనీయం : ఎంఇఓ

తంబళ్లపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి ప్రాథమిక పాఠశాల అన్ని రంగాలలో అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచినట్లు ఎంఈవో త్యాగరాజు కొనియాడారు. మంగళవారం ఆయన పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి బాగుందని భవిష్యత్తులో సైతం ఇలాగే కొనసాగించాలని కుకింగ్ కమిటీకి సూచించారు. అనంతరం విద్యార్థుల బోధన, పఠనాసక్తి, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. విద్యార్థులతో ముచ్చటించి పలు ప్రశ్నలను అడిగి సమా ధానాలు రాబట్టారు. పాఠశాలలో నాడు-నేడు కింద చేసిన అభివృద్ధి పనులు, ఉపాధ్యాయుల బోధనపై విద్యార్థులతో పాటు స్థానిక ప్రజలు కొనియాడడం విశే షం. మండలంలోని ప్రతి పాఠశాల పంచాలమర్రి పాఠశాలను, కుకింగ్ కమిటీ, ఉపాధ్యాయుల పని తీరును ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో ప్రశంసించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రెడ్డప్పరెడ్డి, సీఆర్పీ సుధాకర్ పాల్గొన్నారు.

## సూర్యగ్రహణం సందర్భంగా కోసువారిపల్లె ఆలయం మూత

తంబళ్లపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె లో వెలసిన టీటీడీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం మంగళవారం సూర్య గ్రహణం సందర్భంగా మూత వేశారు. తిరుపతి తిరుమల దేవస్థానం డిప్యూటీ ఈవో ఆదేశాల మేరకు ఉదయం స్వామి వారికి దూప దీప నైవేద్యాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనల నిర్వహిం చారు. అనంతరం 9 గంటలకు సూర్య గ్రహణం సందర్భంగా ఆలయ తలుపులు మూత వేశారు. సాయంత్రం 7 గంటలకు ఆలయంతో పాటు పరిసరాలు ప్రధాన అర్చకులు రాఘవేంద్ర స్వామి ఆధ్వర్యంలో సంప్రోక్షణ కార్యక్రమం జరిగిన అనంతరం ఆలయం తలుపులు తెరిచారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల సర్టిఫికెట్లు జాగ్రత్తగా పరిశీలించండి:తహశీల్దారు

తంబళ్లపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:



రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ ఓటర్ల సర్టిఫికెట్లు జాగ్రత్తగా పరిశీలించాలని తహసీల్దారు కళావతి అధికారులను హెచ్చరించారు. మంగళవారం ఆమె ఎన్నికల డీటీ హరిప్రసాద్‌తో కలిసి సమీక్ష జరిపారు. ఎమ్మె ల్సీ ఎన్నిక కోసం అభ్యర్థులు నేరుగా దరఖాస్తు చేస్తే అభ్యర్థి యూనివర్సిటీ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఓటరు కార్డు, ఆధార్ కార్డు సేకరణతో పాటు అభ్యర్థి సంతకం తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులు జాగ్రత్తగా పరిశీలిం చాలని ఏమాత్రం అను మానం వచ్చినా సదరు అభ్యర్థికి తెలియజేసి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై సం తకం తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు చేయిం చడానికి సచివాలయ సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరిం చాలని సూచించారు. అభ్యర్థుల దరఖాస్తులకు నవంబరు 7వ తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించాలన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు కలర్ ఫొటో గెజిటెడ్ ఆఫీసర్ వద్ద సంతకం తప్పనిసరిగా చేయిం చాలని సూచించారు. సమీక్షలో డెసిగ్నేషన్ అధికారులు, ఎంపీడీవో ఆనంద్ కుమార్, ఎంఈవో త్యాగ రాజు, వీఆర్వోలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అరుణాలచం యాత్రను సద్వినియోగం చేసుకోండి

తంబళ్లపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లోని భక్తులు నవంబరు 7న (అరుణాలచం) తిరువన్నామలై వెళ్లే బస్సు సర్వీసు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ వైఎస్ఆర్ సంఘ అధ్యక్షుడు బాబ్జీ తెలిపారు. మదనపల్లి-1 డిపో నుంచి 7వ తేదీ (సర్వీస్ నెంబర్ 9137) ఎక్స్‌ప్రెస్ బస్సు ఉదయం 10 గంటలకు బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు కేవలం రూ.650 రాను, పోను ఛార్జీ వసూలు చేయడం జరుగుతుంది. తిరువన్నామలై వెళ్లే భక్తులు ఆన్‌లైన్‌లో సైతం బుక్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఖరీఫ్ పంట నమోదు పరిశీలనపై సమీక్ష సమావేశం

జమ్మలమడుగు, అక్టోబరు 25, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం వ్యవసాయ కార్యాలయంలో స్థానిక ఏడీఏ వి.వెంకట సుబ్బయ్య అధ్యక్షతన మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి మంగళవారం క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఖరీఫ్ పంట నమోదు చేసిన జాబితాను సూపర్ చెక్ కింద తనిఖీ చేసేందుకు ఉన్నతాధికారులు 570 రికార్డులను తనిఖీ చేయమని ఆదేశాలు ఇచ్చారని ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించి తనిఖీ చేయడం జరుగుతుందని సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో 1997 రికార్డులను తనిఖీ చేయడం జరుగు తుందన్నారు. గ్రామంలో 27 రికార్డులను పంట నమోదు చేసిన జాబితాను సర్వే నంబర్ల వారీగా పంటల వారీగా నీటి ఆధారమా, వర్షాధారమా విషయాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. రైతులు శనగ విత్తనా సగు చేసేటప్పుడు ముందు జాగ్రత్తగా విత్తన శుద్ధి చేసుకోవాలని రైతు లను కోరారు. నాణ్యమైన విత్తనాలు ఉపయోగించాలని తెలిపారు. రైతులు ఇష్టానుసారంగా క్రిమిసంహారక మందులను విత్తన శుద్ధికి ఉపయోగించ రాదన్నారు. కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, అలాగే గ్రామ నౌకర్లు పాల్గొన్నారు.

## నేడు డీవైఎఫ్ఐ స్కూటర్ జాత

జమ్మలమడుగు, అక్టోబరు 25, ప్రభాతవార్త:

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ 26, 27 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా జమ్మలమడుగు నుంచి కడప జరుగుతున్నందున బుధవారం జమ్మలమడుగు 3 రోడ్ల నుంచి ఉదయం 10 గంటలకు ప్రారంభమై పాత బస్టాండు నందు 10.30 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగు తుందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. స్థానిక జమ్మలమడుగులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉక్కు స్కూటరు జాత జయప్రదం చేయాలన్నారు. జాతా ప్రారంభానికి డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, డీవైఎఫ్ఐ యువజన సంఘం మాజీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ నాయకులు హాజరవుతున్నారన్నారు. ప్రధానంగా కడప జిల్లా అభివృద్ధి కావాలంటే కడప ఉక్కు దిక్కు అన్నారు. కడప ఉక్కు మన హక్కు అన్నారు. సమావేశంలో హుసేన్, దివాకర్, రాజు పాల్గొన్నారు.

## గ్రహణాన్ని పురస్కరించుకొని భుజంగేశ్వరదేవాలయం మూత

### కార్తీక మాసానికి భుజంగేశ్వర దేవాలయం శోభ పోకల సుబ్బరాయుడు

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని భుజంగేశ్వర దేవాలయాన్ని మంగళవారం సూర్యగ్రహణాన్ని పురస్కరించుకొని భుజంగేశ్వరదేవాలయాన్ని మంగళవారం ఉదయం 9 నుండి బుధవారం 5 గంటల వరకు సూర్యగ్రహణాన్ని పురస్కరించుకొని దేవాలయాన్ని మూసివేస్తున్నట్లు, ఈ విషయాన్ని సంబంధిత భక్తులు గుర్తించాలని ఆలయ కమిటీ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిల ఆధ్వర్యంలో భుజంగేశ్వర దేవాలయాన్ని అద్భుత సుందరమైన విద్యుత్తు కాంతులతో కార్తీక మాసాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సోమవారం పాల్గొన్న భక్తులకు అల్పాహార విందు, మధ్యాహ్న భోజనం భక్తుల కొరకు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా భుజంగేశ్వరాలయాన్ని 4 వారాలు విద్యుత్తు కాంతులతో ఆలయాన్ని అంగరంగ వైభవంగా అలంకరించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భుజంగేశ్వరదేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడుతో పాటు సభ్యులు కొర్లకుంట శంకర , పోకల త్రివిక్రమ్, పోకల చంద్రశేఖర్, అర్చకులు పవన్‌కుమార్‌శర్మ, యోగీశ్వర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ పెరిగిన ధరకన్నా అధిక వసూళ్లు

నందలూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని శివశంకర్ భారత్‌గ్యాస్ ఏజెన్సి సంస్థ ప్రజలపై గ్యాస్ ధర కంటే అధికంగా వసూలు చేయడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం పెరిగిన గ్యాస్ ధరలకు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే దానికితోడు 50 రూపాయలు అధనంగా వసూలు చేయడం మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు అన్న సామెత దోరణిలో తయారైంది. భారత్‌గ్యాస్ సంస్థ విధించిన నిబంధనలకు విరుద్ధంగా ఈ అధిక వసూళ్లు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. గ్యాస్ ఏజెన్సి నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి అదనపు ఛార్జిలు వసూలు చేయకూడదని చెబుతున్నప్పటికి నందలూరులో మాత్రం ఇన్‌వాయిస్ బిల్ కంటే 50 రూపాయలు అధనంగా వసూలు చేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతినెలా పెరుగుతున్న గ్యాస్ ధరలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ అధనపు వసూళ్లు చేయడం దారుణమని వాపోతున్నారు. దీనిపై గత కొన్ని నెలల ముందు ఎటువంటి అధనపు వసూలు చేయడం లేదని సంస్థ యాజమాన్యం తెలియజేసినప్పటికి అవి మాటలకే పరమితయ్యాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధిక వసూళ్లను తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### విద్యాశాఖాధికారుల సమీక్షలో కలెక్టర్

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 25, ప్రభాతవార్త:



విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారిలో మానసిక వికాసం, నైపుణ్య, నైతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ వి.విజయరామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో విద్యాశాఖాధికారులతో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి సాధారణ ఆరోగ్య స్థితిని పరీక్షించి మూడు రకాలైన గ్రీన్, బ్లూ, రెడ్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా జిల్లాలో మొదటి విడతగా 1040 ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాలైన మౌలిక సదుపాయాలతో అధునాతన హంగులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖా సమగ్ర శిక్ష వయోజన విద్య, అనుబంధ శాఖల అధికారులు తదితరుల పాల్గొన్నారు.

## అధ్యాపకుల పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలి

-ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి

వీరబల్లి.అక్టోబర్ 25 ప్రభాతవార్త



జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. వీరబల్లి మండలంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించి ఉపాధ్యాయులు సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్ పోస్టుల భర్తీ చేయకపోవడంతో ఇన్‌చార్జిలతోనే కాలం గడుపుతున్నారన్నారు. కావునా ఖాళీగా ఉన్న ఆర్‌ఐవో, డీవిఈవో, ఆర్‌జేడీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పదోన్నతులు లేక ఎన్నో సంవత్సరాలు కావస్తున్నాయని వీరికి జూనియర్ అధ్యాపకులు పదోన్నతులు కల్పించి నా య్యయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘురామయ్య, అధ్యాపకులు శ్యాంసుందర్, ఒప్పంద అధ్యాపకులు రాజు, హరి, రమేష్, వైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ గజ్జల వేమనారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, జనార్దన్, రామ్మోహన్, భాస్కర్,

## తప్పుడు వాయిస్ మెసేజ్ పంపిన వ్యక్తి అరెస్ట్

అట్లూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :



మండలంలో గత నాలుగు రోజుల క్రితం అట్లూరు మండలానికి 20 మంది ఇతర రాష్ట్రాల నుండి పిల్లలను ఎత్తుకుపోయే ముఠా వచ్చిందని చరవాణిలో తప్పుడు వాయిస్ మెసేజ్ పంపిన రెడ్డిపల్లె గ్రామానికి చెందిన మాడపూరు వెంకట రమణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నాగ చిరంజీవి తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం తప్పుడు వాయిస్ మెసేజ్‌తో మండలంలోని ప్రజలను భయాందోళనకు గురిచేసి మహిళలను, పిల్లలను కిడ్నాప్ చేసి కను గుడ్లు, కిడ్నీలను తీసుకుపోయే వ్యక్తులు మండలంలో చొరబడ్డారనే సమాచారం మండలంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో కొంత అలజడి రేకెత్తించి. దీనిపైన లోతుగా ధర్యాప్తు చేసి చరవాణి ద్వారా తప్పుడు సమాచారం పంపిన వ్యక్తి ఎట్టకేలకు గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలోకి ఎలాంటి బయటి వ్యక్తులు రాలేదని, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, అలాంటి వ్యక్తులు మండలంలో గానీ, జిలాల్లో గానీ ఎక్కడా లేరని, ఇలాంటి వదంతులు సృష్టిస్తే ఎవరిపైన అయినా కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సూచించారు.

## మృతదేహం లభ్యం



బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 25 ప్రభాతవార్త :

మండల పరిధిలోని లింగాలదిన్నెపల్లె గ్రామానికి చెందిన భూమిరెడ్డి నరసింహా రెడ్డి (45) అనే వ్యక్తి గత మూడు రోజుల క్రితం లింగాలదిన్నెపల్లె వద్ద బ్రహ్మసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువలో ప్రమాదవశాత్తు పడి గల్లంతై మంగళవారం కాశినాయన మండలం మిద్దెల నరసాపురం వద్ద మృతదేహం కాలువలో కొట్టుకుపోతున్నట్లు గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారించగా లింగాలదిన్నెపల్లె గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. నీటిలో గల్లంతై కన్పించిన మృతదేహాన్ని మృతుని బంధువులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

**In the Court of the Principal Dist Principle Judge Kadapa.**
**I.A.No 1468/2021**
**A.S.No. /2021**

Shaik Shaziya and others ...Petitioner
V/s
V. Venkata Lakshumma ...Respondent

**Notice to Respondent No. 6**

V. Venkata Lakshmumma, W/o V. Krishna Reddy Hindu aged 35 years Resident Godavandlapalli H/o Nagi reddy-palli, C.K. Dinne (M), Kadapa dist.

పై తెలిపిన ప్రతివాదికి నోటీసు కొరకు 08.11.2022వ తేదీన వాయిదా వేసి యుండినారు. పై తెలిపిన ప్రతివాది పై కనపరచిన తేదీ నందు అతను కానీ అతని యొక్క వకీలు ద్వారా కానీ ఆక్షేపణలు తెలియ గోరుచున్నాము. లేనిచో రాజశ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మాణించబడును.

// By Order of the court //
P. Raghunatha Reddy, Advocate for Petitioner, Kadapa.

**PUBLIC NOTICE**

Under the instructions of my clint m/s shriram city union finance ltd,proddatur branch issues the following notice to the General public my client intend to grant loan to smt. Pothula Diwakar Reddy S/o P.Bala Obul Reddy all are residents of Door No26/960-1, Mittamadi Street, Proddutur, YSR Kadapa District, Andhra Pradesh, by motgages, sale agreements, cour attachments,court disputes,etc,shall be informed to the addresses mentioned below within 7days.from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

**SCHEDULE OF IMMOVABLE PROPERTY**

Y.S.R.Kadapa District, Kadapa Registration District, Kadapa Sub District, Kadapa City and Municipal Corporation Area, Palampalle village accounts, Circar Wet D.No.360/1A2 a total extent of Ac.2.06 ½ cents and in it an extent of Ac.1.00 cents and in it an extent of Ac.0.50 cents or 0.202 hectors of land, bounded on:-
East: Land of applicant, P.Diwakar Reddy, West: Vanka, North: Road, South: Land of Muslim Organization;
Within these, an extent of Ac.0.50 cents or 0.202 hectors of land only

**ADVOCATE PRODDATUR, SHAIK KHAJA MOHIDDIN, KADAPA**

## లింగోద్భవ మహాశివునికి సర్పదోష నివారణ అభిషేకం

వాల్మీకిపురం,అక్టోబర్ 25 :ప్రభాతవార్త



వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథం శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి సమూహ దేవాలయంలో మంగళవారం సాయంత్రం సూర్యగ్రహణం సందర్భంగా గ్రహణ సర్పదోష నివారణ అభిషేకంను శాస్త్రోక్తకంగా నిర్వహించారు.సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవ ట్రస్టు ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.సూర్యగ్రహణం సందర్భంగా సర్పదోష నివారణ అభిషేకం చేశారు. 23వ తేదీన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యం స్వామి కళ్యాణోత్సవం జరిగింది. స్థానిక రామాలయం, శివా లయం, షిర్డిసాయిబాబా, నల్లవీర గంగా భవానీ ఆలయాలు గ్రహణం సందర్భంగా మూసివేశారు. పేర్కొన్నారు. కార్యక్రమంలో సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, ట్రస్టు సభ్యులు సారధి,మురళి మోహన్,కోమల పాల్గొన్నారు.

## నేడే కేవి.పల్లె మండలంలో ఎమ్మెల్యే పర్యట

కేవి.పల్లె, అక్టోబరు 25ప్రభాతవార్త:

బుధవారం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కేవి.పల్లె మండలంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారని వైసీపీ నాయకులు జయరామచంద్రయ్య సర్పంచి రెడ్డికాంతమ్మ అన్నారు. మండలంలోని నారమాకులవడ్డిపల్లెలో మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ డిజిటిల్ గ్రంధాలయాన్ని అనంతరం ఎంపీపీ పాఠశాలలు నాడు-నేడు పథకం కింద మంజూరైన స్నానపు గదులను ,3గంటలకు వైస్సార్ చేయూత పథకం, 3వ విడత చెక్కులు పంపిణీ, 4గంటలకు లబ్దిదాఉరుకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మండల మాజీ జడ్పీటీసీ వైసీపీ నాయకులు జయరామచంద్రయ్య, నారమాకుల సర్పంచి రెడ్డి కాంతమ్మలు సంయుక్తంగా తెలిపారు. ఈకార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ద్వాక్రామహిళలు లబ్ది దారులు పాల్గొని కార్యక ్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కారుతో సహా రూ.10లక్షలు ఎర్రచందనం స్వాధీనం- కేసు నమోదు

పీలేరు, అక్టోబరు 25 ప్రభాతవార్త:



పీలేరు డీఎఫ్ఓ కిరణ్‌కు అందిన రహస్య సమాచారం మేరకు పీలేరు ఎఫ్ఆర్ఓ వెంకటరమణ తన సిబ్బందితో తిరుపతి-రంగంపేట రహదారిలో మాటు వేసి ఉండగా రహనా దాబా వద్ద అనుమానంతో ఉన్న వాహనం తనిఖీ చేయగా అందులో 8 ఎర్రచందనం దుంగలు 143 కేజీలుబరువు ఉన్నట్లు గుర్తిం చి వాటి విలువ 10లక్షలు రూపాయలు విలువ చేస్తుందని అయితే అప్పటికే తమ సిబ్బందిని గుర్తించిన స్మగ్లర్లు పారిపోయినట్లు ఆయన తెలిపారు. వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. ఈదాడిలో సిబ్బ ంది ప్రతాప్, దేవేంద్ర, ప్రభుతేజలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## గడపగడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఎర్రగుంట్ల మండలం చిలంకూరు గ్రామ సచివాలయం -2 పరిధిలో జమ్మల మడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్ రెడ్డి గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. సానానగర్‌లో ఇంటింటికి తిరుగుతూ వాలం టరీ, సచివాలయ సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు.సమస్యలేవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అభివృద్ధి సంక్షేమం మా ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, జగ నన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వలన ముఖ్యమంత్రి జగన్ కు వస్తున్న ఆద రణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక ఉన్నాయని,కుల మత భేదాలు లేకుండా పార్టీ లకు అతీతంగా ప్రజలకు పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ మని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, ఎస్సై వెంకట కృష్ణయ్య ,ఆర్ఐ సాంబ శివారెడ్డి, జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి

చాపాడు అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన చాపాడులోని భవిత కేంద్రంలో కాంట్రాక్టు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న బండారు సునీల మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రొద్దుటూరు మోడం పల్లె బైపాస్ రోడ్డు యందు మృతురాలు తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా ప్రమాదవశాత్తు లారీ. డొక్టర్ మధ్యలో కిందపడి మృతి చెందినట్లు తెలిపారు.

## పూరిళ్ళు దగ్ధం... రూ.5లక్షలు ఆస్థినష్టం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:





పట్టణంలోని కుమారపురంలో మంగళవారం అగ్రిప్రమాదం చోటు చేసుకొంది. మంటలు అంటుకొని పూరిళ్ళు దగ్ధం కావడంతో రూ.5లక్షలు ఆస్తినష్టం సంబవించింది. కుమారపురానికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు. అలాగే ఈయన భార్య కూలిపనులు చేస్తుండేది. ఈ నేపథ్యంలో దంపతులు మంగళవారం ఇంటికి తాళం వేసుకునొ పనులకు వెళ్ళారు. ఈ క్రమంలో ఇల్లు అంటుకొని పొగలు వస్తుండాన్ని స్థానికులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు హుటాహుటిన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తుండగా ఇల్లు మొత్తం పెద్దఎత్తున మంటలు చెలరేగి కాలిపోయింది. విషయం తెలుసుకొన్న వెంకటరమణ దంపతులు ఇంటికి చేరుకొని బోరున విలపించారు. ఈ ప్రమాదంలో రూ.5లక్షలు ఆస్థినష్టం జరిగిందన్నారు. అయితే ఇంటికి ఎవరైనా నిప్పుపెట్టారా లేక షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిందా అనే అనుమానం కలుగుతోంది. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మండల కేంద్రాలలో సరే...గ్రామాల్లో పరిస్థితి ఏంటి

### బాల్య వివాహాలపై గ్రామాల్లో అవగాహన

కలికిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

బాల్య వివాహాలపై మండల అధికారులు, ఉపాధ్యాయులు,ఐసిడిఎస్ సిబ్బంది, వైద్యసిబ్బంది సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని ఇటీవల జిల్లా కలెక్టర్ గిరిషా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు ఉపాధ్యాకులు, ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. అంతేకాని గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా జరిగే బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు జరిగిన పాపాన పోలేదు. పంచాయితీల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఐసిడిఎస్, సచివాలయ మహిళా పోలీస్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్త, సచివాలయ పరిధిలోని ఉపాధ్యాయ ఆధ్వర్యంలో కమిటీలుగా ఏర్పటి బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు కానీ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా అవగాహన కార్యక్రమాలు జరగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్యవివాహాలు జరగకుండా అడ్డుకట్టు వేయాల్సి ఉంది.

## పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

### గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త :



రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం పట్టణంలోని 16వ వార్డు శాస్త్రీవీధి సచివాలయప రిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. డైలీమార్కెట్, పెంచుపాడు రోడ్డులో ప్రభుత్వ పథకాల బుక్‌లెట్‌తో ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం నవరత్నాల పేరుతో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95శాతం నెరవేర్చడం జరిగిందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు అందనివారు ధరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, వార్డు కౌన్సిలర్లు రాజేష్, ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, నాయకులు ఎస్‌ఎ.కరీముల్లా, రఫీ, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా ధమ్మ దీపోత్సవం

మదనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త :



దీపావళి పండగ సందర్భంగా పట్టణంలోని ప్రెస్‌క్లబ్ నందు బుద్ద అంబేద్కర్ సమాజ్, భారతీయ అంబేద్కర్ సేన ధమ్మ దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. గౌతమబుద్దిని నిలువెత్తు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మొట్ట మొదటగా దీపాన్ని వాడిన వారు బౌద్దులేనని అజ్ఞానమనే చీకటిని పారద్రోలి, విజ్ఞానమైన వెలుగును నింపడానికి సంకేతంగా బౌద్దులు దీపాన్ని వెలిగించడం చేపట్టారన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ముత్యాలమోహన్, నాయకులు లక్ష్మినారాయణ, డాక్టర్ గంగాధర్, మాలగిరి గిరిబాబు, చిన్నప్ప, రవిశంకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దీపావళి నోములు

రామసముద్రం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



రామసముద్రం మండలంలోని ప్రజలు భక్తిశ్రద్దలతో దీపావళి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ చంద్రశేఖర్ ఆలయం, శ్రీ వాలీశ్వరాస్వామి, ఎంబాడి గ్రామంలో వెలిసియున్న శివాలయంలో సోమవారం అమావాస్య గడియలు రావడంతో ఆలయాలు భక్తులతో కేదారేశ్వరస్వామి వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అర్చకులు బాలాస్వామి, తిన్నిలిస్వామి, అనిల్‌స్వామి, నాగరాజుస్వామి, అర్చనా అభిషేకాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్దలతో కేదారేశ్వర సోములు వ్రతాన్ని నిర్వహించారు. పట్టణల్లో గ్రామాల్లో ఇళ్ళముందు టపాకాయలు పేల్చుతూ దీపావళి జరుపుకొన్నారు.

## వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌తో మెరుగైన వైద్యం

### జిల్లా వైద్య, విద్యా స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పద్మజ

కలికిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ విలేజ్‌క్లినిక్ ఏర్పాటు చేసి మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నట్లు జిల్లావైద్యవిద్య స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పద్మజ లోకవర్ధన్ అన్నారు. ఇటీవల ఆమె మండలంలో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నూ ఆరోగ్య ఏపిగా మార్చేందుకు రాష్ట్ర సిఎం వైఎస్ఆర్ క్లినిక్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి రెండువేల జనాభాకు క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రతినెల ఒక పర్యాయం ప్యామిలీ డాక్టర్, వైద్యసిబ్బంది గ్రామాలకు వెళ్లి బాలింతలకు, గర్భవతులకు, చిన్నారుల ఎదుగదలకు ప్రభుత్వం అందించే పౌష్టికా హారం సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోనున్నారు. ఈకార్యక్రమంలో 67 రకాల మందులు, 14రకాల చికిత్సలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందనున్నాయి. ఈ కార్యక్రమాలపై ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సచివాలయాల్లోని క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

## రాయచోటికి బస్సులు నడపాలని వినతి

నిమ్మనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

అన్నమయ్యజిల్లాలోని మారుమూల మండలమైన నిమ్మనపల్లె నుంచి జిల్లా కేంద్రమైన రాయచోటికి ఆర్టీసి బస్సులు నడపాలని మండల వాసులు కోరుతున్నారు. ఈ బస్సుల వల్ల మండలవాసులకే కాకుండా చింతపర్తి, కలికిరి, కలకడ ప్రాంత ప్రజలకు కూడా ఈ బస్సుసౌకర్యం ఉపయోగకరంగా ఉంటుందని మండల వాసులు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



దీపావళి పండగ పర్వదినాన ఘోర రోడ్డు ప్రమాదం మదనపల్లెలో జరిగింది. దీంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంతో రెండు కుటుంబాల్లో విషాధం అలుమకొంది. పోలీసుల కథనం మేరకు మదనపల్లె మండలం సిటిఎంకు చెందిన బాలాజి (36) భార్య పార్వతి(31) చిత్తూరులో నివాసం ఉంటున్నారు. ఇతను ప్రైవేటు ఉపాధ్యాయునిగా, పార్వతి ప్రభుత్వ కళాశాలలో క్లర్‌గా పనిచేస్తోంది. దంపతులు ఇద్దరూ పండగకు స్వగ్రామం అయిన సిటిఎంకు వచ్చి తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనంలో బయలుదేరారు. అయితే పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన మహమ్మద్ షరీఫ్(22) ఇతని స్నేహితుడు రషీద్(20)ల కలసి ద్విచక్ర వాహనంలో పుంగనూరుకు వెళ్ళి తిరిగి మదనపల్లెకు ప్రయాణం చేస్తుం డగా మార్గమద్యంలోని జ్యూస్‌ప్యాక్టరీ వద్ద బాలాజి వెలుతున్న ద్విచక్రవాహనం, మహమ్మద్‌షరీప్ ద్విచక్రవాహనం రెండు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో నలు గురు తీవ్రంగా గాయపడడంతో గమనించిన స్థానికులు 108 మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు బాలాజి, మహమ్మద్ షరీప్ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పార్వతి, రషీద్‌లకు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లోనూ విషాద చాయలు అలుముకొన్నాయి. కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

## భూమి విషయమై ఘర్షణ

మదనపల్లెక్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



భూమి వషయమై జరిగిన ఘర్షణలో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం సాయంత్రం మదనపల్లెలో చోటు చేసుకొంది. వేంపల్లి గ్రామానికి చెందిన పాండురంగ భాగానికి చెందిన రెండు ఎకరాల పొలాన్ని అదే గ్రామానికి చెందిన మునీంద్ర నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. మునీంద్ర కుటుంబ సభ్యులు గోడవపడి ఘర్షణ చేసుకొన్నారు. ఈ ఘర్షణలో మునీంద్రతో పాటు భార్య లలిత, అమరావతమ్మ, సుశీలమ్మలు దాడి చేయడంతో పాండురంగ భార్య సుమతి (45), సరస్వతమ్మ (65)లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ప్రభుత్వా సుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో భవన కార్మికులకు తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. పిటిఎం మండలం కేంద్రానికి చెందిన గంగాద్రి, సురేష్‌లు భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తూ జీవనం పొందేవారు. ములకలచెరువుకు పనుల నిమిత్తం వెళ్ళారు. పనులను ముగించుకొని రాత్రిసమయంలో ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెలుతుండగా పెద్దపాళెం గేటు వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. 108లో వీరిని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోడిపందెగాళ్ళు ఇద్దరు అరెస్టు

నిమ్మనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

మండలంలోని బండ్లపై పంచాయితీకి దక్షిణాన చింతచెట్టు కింద కోడిపందెం జరుగుతుండగా నిమ్మనపల్లె పోలీసులు పందెం రాయుళ్ళును ఇద్దరిని అదుపులోకి తీసుకొన్నారు. అరెస్టు అయినవారిలో మనోహర్(47), రెడ్డప్ప(25) కలరు. వీరి వద్ద రూ.1260లతో పాటు రెండు కోళ్ళును స్వాధీనం చేసుకొన్నారు.

## 7న తిరునామలైకు ప్రత్యేక బస్సు సౌకర్యం

మదనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో నుంచి నవంబర్ 7న తిరునామలైకి (అరుణాచలం) ఎక్సప్రెస్ బస్సు నడపనన్నట్లు డిపో మేనేజర్ ఆర్.వెంకట రమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బస్టాండు నందు, ఆన్‌లైన్‌లో ప్రయాణీకులు రిజర్వేషన్ చేసుకోవచ్చునన్నారు. రానూ, పోనూ రూ.650లు చార్జీ ఉంటుందన్నారు. 7వ తేది ఉదయం 10.30గంటలకు బస్సు బయలుదేరుతుందన్నారు. సాయంత్రం 5.30గంటలకు అక్కడికి చేరి కొండచుట్టూ ప్రదక్షణలు అనంతరం మరుసటిరోజు ఉదయం బయలు దేరుతుందన్నారు. బస్సు సర్వీసునెంబర్ 9137గా తెలియజేశారు.

## రైలుకింద పడిన యువతి గుర్తింపు

కురబలకోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడిన యువతిని గుర్తించినట్లు కదిరి రైల్వేపోలీసులు తెలిపారు. ఆదివారం తిరుపతి వెళ్ళే ప్యాసింజర్ రైలు కింద దూకి ఆత్మహత్యకు పాల్పడిన యువతిది సత్యసాయి జిల్లా తలపల మండలం ఒడ్డిపల్లెకు చెందిన గాయత్రిగా పోలీసులు గుర్తించారు. కుటుంబ కలహాల వల్ల ఈమె రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు కదిరి రైల్వే పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## నేడు సామాజిక బహిరంగ సభ

కురబలకోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు బుధవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద సామాజిక బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు ఏపిఓ వెంకటేష్ తెలిపారు. ఈ ఉపాధి హామీ పథకం కింద 2020-21, 2021-22కింద చేపట్టిన పనుల కింద ఈ సామాజిక బహిరంగ సభ డ్వామా పీడి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఏపిఓ తెలిపారు. సభకు అందరూ హాజరు కావాలని కోరారు.

## గృహ లబ్దిదారులకు భారం తగ్గించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేసే దిశగా 24 వేల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని, పట్టణ పరిధిలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే 1లక్ష,80 వేల తో పాటు అదనంగా 70వేలు లబ్ధిదారులు ఖర్చు పెట్టాలంటే భారమవుతున్న నేపథ్యంలో అధికారులతో సమీక్షించి కేవలం 35 వేలకే గృహ నిర్మాణాన్ని పూర్తి చేసి నిరుపేద కుటుంబాలకు భారం తగ్గించనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ కమిషనర్ చాంబర్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు అర్బన్, కొత్తపల్లె , సోములవారిపల్లె, దొరసానిపల్లె, గోపవరం గ్రామ పంచాయతీలకు సంబంధించి 19 వేల మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయడమే కాక గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం 1లక్ష,80వేలు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే 4వేల గృహాలకు నిర్మాణాలు చేపట్టామని తెలిపారు ఆనాటి మేస్త్రీల అంచనాల మేరకు ఒక్కొక్క లబ్ధిదారుడు అదనంగా 70 వేల రూపాయలు ఖర్చు చేస్తే నిర్మాణం పూర్తి చేయవచ్చని తెలిపారన్నారు. అధికారులతో సమీక్షలు నిర్వహించి నెల్లూరు హైదరా బాదు నుండి గృహ నిర్మాణ కాంట్రాక్టర్లను పిలిపించి ఇంటి నిర్మాణంలో చిన్నచిన్న మార్పులతో 35 వేలకే నిర్మాణం పూర్తి చేసేందుకు వారితో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. పొదుపు సంఘాలలో లేని మహిళలను 11వ సభ్యురాలిగా సంఘాలలో చేర్చి రుణం మంజూరు చేస్తామన్నారు. ఈ గృహ నిర్మాణంలో తాము ఒక్క రూపాయి కూడా సొంత డబ్బులు పెట్టడం లేదని స్పష్టం చేశారు. ప్రతి లబ్ధిదారుడి సొమ్ము బ్యాంకు ద్వారా కాంట్రాక్టర్‌కు చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పట్టాలు మంజూరు అయిన ప్రతి లబ్ధిదారులు ఇంటి నిర్మా ణం చేపట్టేందుకు అనుమతి పత్రాన్ని అందజేసి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేర్వురు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. బాధితుల కథనం మేరకు పిటిఎం మండలం అగ్రహారానికి చెందిన వెంకటరమణ భార్య గాయత్రి(27) కుటుంబసమస్యలపై గొడవ పడింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆమె పురుగులమందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించి కుటుంబసభ్యులు మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసును మొలకలచెరువు పోలీసులు విచారణ చేపట్టారు. మదనపల్లె రూరల్ మంలం సిటిఎం నేతాజి కాలనీకి చెందిన చౌడప్ప కుమారుడు సంతోష్(24) చెడు వ్యసనాలకు బానిసై జులాయిగా తిరుగుతూ సక్రమంగా పనిచేసేవాడు కాదు. దీంతో తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురై ఇంటిలోనే ప్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. రూరల్ పోలీసులు విచారిస్తున్నారు.

## పల్లవోలులో రైతు సదస్సు

చాపాడు అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని పల్లవోలు గ్రామం నందు బుధవారం రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు శాస్త్రవేత్తలు రానున్నారని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను శాస్త్రవేత్తలకు తెలిపి పరిష్కరించుకోవాలని కోరారు

## 30న జిల్లా కౌన్సిల్ సమావేశం

పీలేరు, అక్టోబరు 25ప్రభాతవార్త:

ఈనెల 30వ తేదీన అన్నమయ్య జిల్లా రాయచోటి లయ గార్డెన్సులో జరిగే జిల్లా రాష్ట్రీయ బాల సంస్థ ప్రోగ్రామ్ జరుగుతుందని కార్యక్రమానికి నియోజక వర్గ పరిధిలోని పీలేరు, కేవి.పల్లె, కల కడ మండలాల్లో ఉన్న ఉద్యోగులు పాల్గొనాలని డాక్టర్ శేషగిరిబాబు తెలిపారు. మంగళవారం పీలేరు పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో సమావేశం పోస్టరును ఆవిష్కరించినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి రెడ్డిశేఖర్, ప్రెసిడెంట్ కుసుమకుమారి జాయింట్ సెక్రటరీ కన్నయ్య, మైధిలి, స్వర్ణలత, టీబీ యూనిట్ సూపర్‌వైజర్ మోహన్ పాల్గొన్నారు.

## రక్తబంధువు సేవా పురస్కారం అందుకున్న ఆర్టఆఫ్ లివింగ్ సంస్థ నారాయణరెడ్డి

బద్వేలు అక్టోబర్ 25, ప్రభాతవార్త



గత 25 సంవత్సరాల నుండి పలు రకాల నిరంతర సేవలో ఉన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు సేవలను గుర్తించిన కర్నూల్ జిల్లా కర్నూల్ పట్టణానికి చెందిన డానియల్ రాజు ఫౌండేషన్ వారిచే రక్త బంధువు సేవా పురస్కారానికి ఎంపిక చేసిన విశయమ్ తెలిసిందే బియస్ నారా యణరెడ్డికి ఈ పురస్కారాన్ని కర్నూల్ పట్టణంలోని శ్రీ సాయి మహారాజ్ కళ్యాణ మండపం నందు డానియల్ రాజు ఫౌండేషన్ 5వ వార్షికోత్సవము సందర్భంగా అవార్డ్ మేమెంటోతో ఆదివారం సుమన్ చేతుల మీదుగా ఘన సన్మానమ్ పొం దారు. డానియల్ రాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుమన్ మాట్లాడుతూ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ అధ్వ ర్యంలో చేస్తున్న అనాధ శవాలకు అత్యక్రియలు చేయడము ఆరోగ్యం బాగాలేని వారికి ఆసు పత్రిలో చేర్పించి సేవలు చేయడంలాంటి సేవా కార్యక్రమాలు అన్ని ప్రాంతా ల్లో కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్త సేవలు విస్తరింప చేయాలని కోరుతూ నారాయణరెడ్డి సేవలు అభినంద నీయ మన్నారు. సమాజంలో ఇలాంటి వ్యక్తులు ఆదర్షం అన్నారు నారాయణరెడ్డి లాగా నిస్వార్ధంగా సేవా కార్యక్రమాలు చేసేవారు సమాజానికి అవసరమన్నారు. గిద్దలూరు పట్టణంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు స్నేహితులు ఆత్మ బంధువులు అవార్డు అందుకున్నందుకు అభినందించారు. బి యస్. నారాయణరెడ్డి మాట్లాడుతూ అవార్డ్ ప్రశంసా పత్రము అందించిన సుమన్‌కు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. నేను సమాజసేవ చేయడానికి అవసరమైనప్పుడు మా తల్లి తండ్రులు, మా తమ్ముళ్ళు, మా మేనమామ కొడుకు లు, స్నేహితులు, బందు వులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సభ్యుల ఆర్థిక సహాయం చేయడంతో ఇంత గొప్ప సేవచేస్తున్నానన్నారు. వారికి, పత్రికా విలేఖరులకు, టివీ విలేకరులకు స్నేహితులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమములో కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఏ భార్గవ్ తేజ ఐఏఎస్, కర్నూల్ కార్పొరేషన్ మేయర్ బి వై రామయ్య, కర్నూల్ డిఎస్పి కెవి మహేష్, రెండు తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 100 మంది స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు,డానియల్ రాజు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్‌యూలో ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో జయంతి

కడప వైవీయూ అక్టోబర్ 25, ప్రభాతవార్త



డా॥వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో పికాసో 142వ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈసీ. సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పికాసో ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు అని, పికాసో ఎన్ని చిత్రాలు వేసినా ఆయన రంగుల దాహం తీరేది కాదు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, సూపరెంటెంట్ పవన్‌కుమార్‌రెడ్డి, పెయిం టింగ్ డిపార్ట్మెంట్ కోకోఆర్డినేటర్ బరుణ్ మండల్, మనోహర్‌రావ్, అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులపై వేధింపులు తగదు

### సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రొద్దుటూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త



రాష్ట్రంలోని సచివాలయ ఉద్యోగులపై అధికారులు వేధింపులకు గురి చేయ డం తగదని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భీమిరెడ్డి అంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నారని, కొందరు ఉన్నతాధికారులు ప్రవర్తిస్తున్న తీరుతో తీవ్రంగా సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం వేళలో టెలికాన్ఫరెన్సులు పెట్టి నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతున్నారని వాపోయారు. చెత్త పన్ను వసూలు విషయంలో ప్రజల నుండి సహకారం అందక చెత్త పన్ను వసూలు చేయడంలో ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు మాత్రం పన్ను వసూలు చేయకపోతే మీరు కట్టండని శానిటేషన్ కార్యదర్శులు పైన ఒత్తిడి చేస్తున్నారన్నారు. పండగ రోజులు సెలవు దినాలలో కూడా పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఉద్యోగి ఒక్కరోజు సెలవు తీసుకోవాలంటే ముగ్గురు నుండి నలుగురు అధి కారులను అభ్యర్థించాల్సి వస్తున్నదని, పనివేళల్లో మాత్రమే టెలికాన్ఫరెన్స్ నిర్వ హించాలని, ఉద్యోగులలో తీవ్ర మనోవేదనకు గురి కావడం వలన అక్కడక్కడ కొందరు ఉద్యోగులు ఆత్మహత్య ప్రయత్నం చేసిన సంఘటనలు కూడా జరుగు తున్నాయని వివరించారు. ప్రొబేషన్ డిక్లేర్ అయితే ఆత్మగౌరవంతో బతకచ్చని ఆశపడ్డ సచివాలయ ఉద్యో గులకు నిరాశ ఎదురవుతున్నదని, అడుగడుగునా అవమానాలకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక శానిటేషన్ సెక్రటరీ ఆత్మ హత్య చేసుకోవడం అత్యంత బాధాకర విషయమన్నారు. మృతిచెందిన శానిటేషన్ సెక్రటరీ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్రేషియా ప్రకటించాలని, వారి కుటుం బంలో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో రాష్ట్ర కోశాధికారి టంగుటూరి మధుబాబు, జిల్లా కార్యదర్శి రవిశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, వెంకట నారాయణ, సుమలత, మాధవి, నాయబ్ భాష, శ్రీనివాస్ వర్మ, శ్రీను, గురు ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## రూ.31లక్షలు మోసం చేసిన ఆర్‌పి లలిత

ప్రొద్దుటూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘ పరిధిలోని ఆర్పీగా పని చేస్తున్న లలిత పొదుపు సంఘాలకు సంబంధించిన డబ్బు సుమారు 31 లక్షల రూపాయలను మోసం చేసిందని మెప్మా శాఖ సిబ్బంది విచారణలో వెల్లడైనట్లు మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్య స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యా లయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం 30 పొదుపు సంఘాల మహిళల డబ్బులు తీసుకుని మోసం చేసిందని సభ్యులు ఆర్పీ లలితపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెప్మా శాఖ అధికారులకు దీనిపై విచారణ జరుపమని ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ నేపథ్యంలో మెప్మా శాఖ సిబ్బంది విచారణలో ఆర్ పి లలిత 31 లక్షల 83 వేల 97 రూపాయలు మోసం జరిగినట్లు నివేదికలో తేలిం దన్నారు. అందులో పొదుపు సంఘాల సభ్యులకు సంబంధించి 2 లక్షల 70 వేల 540, వడ్డీ రూపంలో 7లక్షల 55వేల 673, బ్యాంకు రుణాల ద్వారా 9 లక్షల 35 వేల 446, ఆసరా పథకం ద్వారా 7 లక్షల 49 వేల 038, ఇన్సూరెన్స్ ల ద్వారా 4 లక్షల 72 వేల 400 రూపాయలు మోసం జరిగినట్లు వెల్లడించారు. మెప్మా శాఖ అందించిన నివేదిక మేరకు ఆర్పీ లలిత పై చట్టపరమైన చర్యలతో పాటు పొదుపు సంఘాలకు సంబంధించిన డబ్బును రికవరీ చేయనున్నట్లు తెలిపారు, ఈ నివేదికను జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎస్పి ప్రేరణ కుమార్‌కు అందిస్తామని తెలిపారు. సమావేశంలో మెప్మా అధికారి కేజియా జాస్లీన్ సిబ్బంది రమణారెడ్డి పాల్గొన్నారు.

## కూనవారిపల్లెలో ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్

మైదుకూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కూనవారిపల్లె సచివాలయం లో "ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్ "కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ ఎస్ ముబీన్ రోగులకు పరీక్షలు చేసి చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ గ్రామంలో బిపి, షుగర్ వ్యాధి గ్రస్థులకు మందులు పంపిణి చేశారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు చిరువ్యాధుల చికిత్సలు అందించారు. కార్యక్రమంలో 61 మందికి వివిధ రుగ్మతలకు మందులు పంపిణి చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు, రాత్రిపూట దోమతెరలు వాడుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామంలోని పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో 104 డాక్టర్ వై.కె. శివారెడ్డి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి మాచనూరు రాఘవయ్య, సూపర్ వైజర్ సునీల్ కుమార్, యం ఎల్ హెచ్ పి సునీలా, ఏయన్ యం ఆదిలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ విజయభాస్కర్‌రావు, డిఇఓ లలిత, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు ఉమామహేశ్వరీ, మేరీ పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతుల ఆందోళన

– పంటను దున్నేస్తున్న రైతులు

పెండ్లిమర్రి, అక్టోబరు 25, ప్రభాతవార్త:



ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక రైతన్నలు పంటను దున్నేస్తున్నారు. మండలంలోని మల్ల య్యగారిపల్లె రైతన్నలు గిట్టుబాటు ధర లేక పంట చేతికి రాక పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాసులురెడ్డి అనే రైతు 12 ఎకరాలలో ఉల్లి సాగు చేశారు. ఉల్లికి ధర లేక పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని ఆందో ళన చెందుతున్నారు. గొందిల్లపల్లె పంచాయతీలో 500 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారు. కానీ ధర లేకపోవడంతో చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతింది. సాగు చేసిన పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి నిధులు మంజూరుకు వినతి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 25, ప్రభాతవార్త:



స్కౌట్స్ అండ్ గైడ్స్ అభి వృద్ధికి, శిక్షణ కార్యక్రమాలకు అదనపు నిధులు కేటాయించా లని స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కమిషనర్ బండ్లపల్లి ప్రతాప్ రెడ్డికి కడప జిల్లా సెక్రటరీ మ డితాటి నరసింహారెడ్డి ఆధ్వ ర్యంలో స్కౌట్ మాస్టర్లు మంగళవారం కడపలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బండ్లపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తామన్నారు. సామాజిక సేవ, దేశ భక్తి, క్రమశిక్షణను విద్యార్థుల్లో పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ముందంజ లో ఉందన్నారు. స్కౌట్స్,గైడ్స్ సర్టిఫికెట్లు ఉన్న విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాలలో ప్రభుత్వఉత్తర్వులు 27 ప్రకారం రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు.

### స్కౌట్స్ అండ్ గైడ్స్ రీజనల్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తాం

నాలుగు జిల్లాలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలకు కేంద్ర కార్యాల యంగా కడపలో ఉన్న రీజనల్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపా రు. దీనిని అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధుల గురించి సమగ్రంగా ప్రతి పాదనలు పంపాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమం లో స్కౌట్స్ అండ్ గైడ్స్ కడప, అన్నమయ్య జిల్లాల కార్యదర్శి మడితాటి నరసిం హారెడ్డి, కోశాధికారి టీవీ రమణయ్య, అసిస్టెంట్ సెక్రటరీ శివప్రసాద్, గౌడ్ కెప్టెన్ ప్రమీల, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీకర్, జిల్లా రోవర్లు శివ, బాలాజీ, శ్రవన్, వివిధ పాఠశాలల యూనిట్ లీడర్లు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల మధ్య ఘర్షణ : తమ్మునికి తీవ్ర గాయాలు

రామాపురం.అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని రాచపల్లె పంచాయతీ మంగళపల్లెలో ఆదివారం రాత్రి అన్నదమ్ముల ఘర్షణ పడటంతో తమ్ముడు మల్లేష్‌కు తీవ్రగాయాలయినట్లు ఎస్ఐ జయరాములు తెలిపారు. వెంకటేష్, మల్లేష్ ఇరువురూ మద్యం మత్తులో ఉన్నారు. మల్లేష్ కూతురు మౌనిక ను పెద్దనాన్న వెంకటేష్ అసభ్యకరంగా మాట్లాడుతూ ఉండగా తమ్ముడైన మల్లేష్ నాకూతురు నీకు కూడా కూతురే కదా ఎందుకు అలా మాట్లాడుతున్నావని అనగా అందులకు వెంకటేష్ రోకలి బండతో కొట్టడంతో తలకు తీవ్ర గాయమైంది. అనం తరం చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి రెఫర్ చేయడంతో తిరుపతికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సూర్య గ్రహణం సందర్భంగా దేవాలయాల మూసివేత

రాయచోటి టౌన్.అక్టోబర్ 25 ప్రభాతవార్త




రాయచోటి పట్టణం పరిధిలోని పలు దేవాలయా లు సూర్య గ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు మహాద్వారాలు మూసి వేయడం జరిగింది. పట్టణంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆల యం,చెక్ పోస్ట్ సమీపంలోని శివాలయం, శ్రీసాయి బాబా ఆలయం, మాసాపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలును అర్చకులు మూసివేశారు. అలాగే సూర్యగ్రహణం ఏర్పడే సమయానికి పట్టణంలో ప్రజలు చాలా వరకు ఇంటికే పరిమితమయ్యారు. దీం తో రహదారులు నిర్మానుష్యంగా కనిపించాయి. పట్టణంలోని పలు పాఠశాలలు 4 గంటల సమయానికే మూసివేసి విద్యార్థులను ఇళ్లకు పంపించడం జరిగింది. గ్రహణం పూర్తయిన తర్వాత ఆలయాలును శుద్ది చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రహణం తర్వాత చాలా మంది ప్రజలు తమ ఇళ్లను శుద్ది చేసుకుని కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలు చేశారు.

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

దువ్వూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త:



రైతులు వ్యవసాయ రం గంలో ఆధునిక పద్ధతులు పా టించడం వల్ల అధిక దిగుబడు లు సాధించవచ్చునని కడప ఊటుకూరు కృషివిజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా.వీర య్య, విస్తరణ విభాగం డా.మ హేష్‌బాబులు అన్నారు. మండల పరిధిలోని సంగటితిమ్మాయపల్లె గ్రామంలో గత 3 మాసాలుగా అనంతపురం జిల్లా శ్రీకృష్ణదేవరాయల వ్యవసాయ కళాశాల నుంచి 10 మంది విద్యార్థినిలు అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో వ్యవసాయ పద్ధతులపై శిక్షణలో పాల్గొన్నారు. అందులో భాగంగా మంగళవారం నిర్వహించిన రైతుల సమావేశంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు నిర్వహించిన రైతు సభలో పురుగు మందు లు, రసాయన ఎరువులు తక్కువ ఖర్చుతో కూడిన ప్రాజెక్టు చేసి చూపించారు. వీటిని పరిశీలించిన శాస్త్రవేత్తలు నూతన పద్ధతులతో రైతులు వ్యవసాయం చేయాలని తెలిపారు. దీని వల్ల లాభాలు పొందవచ్చున్నారు. రైతులు పంట వేయ కముందే దుక్కిలో పొటాషియం ఎరువులు వేయాలని వ్యవసాయ, ఉద్యాన శాఖా ధికారుల సూచనలు పాటించాలన్నారు. నూతన పద్ధతుల్లో వ్యవసాయం ప్రతి రైతు నేర్చుకోవాలన్నారు. విద్యార్థినిలతో పాటు రైతులు సలహాలు తెలుసుకు న్నారు. మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, తహసీల్దారు రమాకుమారి, ఏఎస్‌వో ప్రమీల వద్ద ఈ విద్యార్థులు పంట సాగు, నమోదు, సర్వే వంటి వాటిపై శిక్షణ తీసుకున్నారు. సచివాలయాల్లో పనిచేస్తున్న వ్యవసాయ సహాయ సిబ్బందితో కూడా వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ విద్యార్థినిలు నిఖిత, చంద్రిక, ప్రసన్న, దివ్యశ్రీ, ధనలక్ష్మి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ హాకీ పోటీలకు అన్నమాచార్య విద్యార్థి ఎంపిక

రాజంపేట అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త : 5



బెంగుళూరులో డిసెంబరులో జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ హాకీ పోటీలకు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి జశ్వంత్ ఎంపికయ్యాడు. ఎఐటిఎస్‌లో సివిఎస్ఇ సెకండియర్ చదువుతున్న బిఎస్ జశ్వంత్ కలికిరి జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన హాకీ టీం ఎంపికలో పాల్గొన్నాడు. తమ కళాశాల విద్యార్థి సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నాగమణిలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## చైతన్యంతోనే జాతి ఐక్యత సాధ్యం

–జిల్లా రవాణాశాఖ అధికారి బండి.వెంకట్రమణ

రాయచోటి టౌన్.అక్టోబర్ 25 ప్రభాతవార్త



జిల్లా రవాణా శాఖ అధి కారిగా నూతనంగా నియమిం చబడ్డ బండి వెంట్రమణను ఆ యన కార్యాలయంలో ఆయన కమ్యూనిటి నాయకులు మం గళవారం భోజన విరామ స మయంలో మర్యాదపూర్వకం గా కలిసి అభినందనలు తెలియజేశారు. తనను కలవడానికి వచ్చిన కమ్యూనిటి నాయకులతో ఆయన మాట్లాడుతూ ఏ జాతి అయినా ముందు చైతన్యవంతమైతే ఐక్యత దానంతట అదే వస్తుందన్నారు. అన్నమయ్య జిల్లా రవాణాశాఖ అధికా రిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని తన ఆనందాన్ని ఆయన వారితో పంచుకున్నారు. రాయచోటి నియోజకవర్గంలో వడ్డెరలు అధికంగా 25 శాతం ఉన్నారని, వారిని చైతన్య పరిచి ఐక్యం చేయాల్సిన బాధ్యత విద్యావంతు ల దేనని అందుకు ఉద్యోగులం కూడా సహకరిస్తామని అన్నారు. ఆయన్ను కలవడానికి వచ్చిన వారిలో ఆర్టీసీ ఉద్యోగి తిరుమల రామాంజులు, వడ్డెర విద్యా వంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ జీవానందం, ఎపిబీసి బార్ అసోసియేషన్ అన్నమ య్య జిల్లా అధ్యక్షుడు డి.నాగముని, ప్రముఖీవెంట్ మేనేజ్‌మెంట్ అధిపతి రేపన సంజీవ, అడ్వకేట్ నాగార్జున, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పవన్, వెంకటేష్ ఉన్నారు.

## క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి

–ఎంఈవో రామక్రిష్ణుడు

రామాపురం.అక్టోబర్ 25 ప్రభాతవార్త



బాల్యం నుంచి విద్యార్థుల కు మంచి క్రమశిక్షణ విలువుల తో కూడిన విద్యను అందిం చాలని మండల విద్యాశాఖ అ ధికారి రామక్రిష్ణుడు అన్నారు. మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు రెండవ సారి శిక్షణ కార్యక్రమం ప్రారం భించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు 4 రోజులు పాటు జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటుగా క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని అందుకు ఉపాధ్యాయులు తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల రాయడం చదవడం వంటి వాటిపై మంచి శిక్షణ ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు కూడా ఈ శిక్షణలో తమ అమూల్యమయిన సల హాలు సూచనలు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పక్కాగా పంట నమోదు

గాలివీడు.అక్టోబర్ 25 ప్రభాతవార్త



ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటల నమోదుల కా ర్యక్రమాన్ని పక్కాగా చేపట్టిన ట్లు ఆర్డీవో రంగస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తహశీల్దార్ దైవాదీ నంతో కలసి పూలికుంట, నూలివీడు, గుండ్లచెరువు, పేరంపల్లె, గోరాన్‌చెరువు, ఎగువగొట్టివీడు గ్రామంలో ఈ క్రాప్ ద్వారా పంటల నమోదు చేసిన భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్ ద్వారా పంటల నమోదు చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా అందే వివిధ పథకాలు అందనున్నాయన్నారు. సాగుచేసిన పంట వివరాలతో పాటు సాగు చేయని భూముల వివరాలను కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు వెంకోజీరావ్, గంగాధర, రవీంద్రారెడ్డి, వ్యవసాయ సహాయకులు బేబి తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తలను వేరుచేసి సహకరించండి

పులివెందుల రూరల్, అక్టోబరు 25, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలి టీ పరిధిలో చెత్త సేకరణకు వచ్చే వాహనాలకు తడి, పొడి చెత్తలను వేరుచేసి ఇచ్చి సహ కరించాలని మున్సిపల్ ఇన్ ఛార్జ వైఎస్ మనోహర్‌రెడ్డి కో రారు. మున్సిపాలిటీ పరిధి లోని సీయోనుపురం, రోటరీపురం ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటిం చారు. చెత్తసేకరణకు వచ్చే వాహనాలకు ఇచ్చే చెత్త విషయమై ఆయన స్థాని కులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇలాగే చెత్త అందిస్తున్న ఒక మహిళను గుర్తించి ఆమెకు చీరను బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించాలి

ఓబులవారిపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:



రైతులకు సంబంధించిన భూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపి అన్ని విధాలా రైతులకు రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండి ఈ పాస్, ముటేషన్, భూమి కొలతలు తదితర రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్క రించాలని ఏపీ టూరిజం డైరెక్టర్ వి.సాయికిశోర్‌రెడ్డి తహసీల్దారు పీర్‌మున్నీని కోరారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరమైన సమస్యల గురించి ఆయా పంచాయ తీ అధికారులు, వీఆర్వోలతో సమావేశమై వినతుల ద్వారా వచ్చిన సమస్యలు ఏవైనా గ్రామ స్థాయి నుంచి పరిశీలించి వారం రోజుల్లో నివేదికలు పంపాలన్నా రు. రెవెన్యూ పరమైన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపుతు న్నామన్నారు. ఎవరు నిర్లక్ష్యం వహించినా పై అధికారుల ఆదేశాల మేరకు చర్య లు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సింగిల్ విండో ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, పోలి పాపిరెడ్డి, సర్పంచ్‌లు జరుగు నారాయణరెడ్డి, నూకా జయపాల్‌రెడ్డి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## నరకాసురుని పాలనను మించిపోయిన వైకాపా పాలన

వేంపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త :



రాష్ట్రంలో వైకాపా పాలన నరకాసురుని పాలనను మించిపో యిందని, వైకాపా నుండి ప్రజల కు విముక్తి కలిగినప్పుడే రాష్ట్ర ప్రజలకు నిజమైన దీపావళి అని ఏపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలను సాగుతోందన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, వైఎస్ఆర్‌సీపీలను ఓడించాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికి పాటుపడాలి

– మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ ప్రసాద్

బద్వేలు అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :



రైతుల అభివృద్ధికి పా టుపడాలని మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కనమ ర్లపూటి ప్రసాద్, దొంతంశె ట్టి కిషోర్ అన్నారు. వ్యవసా య మార్కెట్ యార్డు డైరెక్ట ర్‌గా నియమితులైన పబ్బతి చంద్రశేఖర్‌ను మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కనమర్లపూటి ప్రసాద్, కిషోర్, కృష్ణమూర్తితో పాటు పలువురు శాలువా, పూల మాలలతో సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం మాజీ వైస్ ఛైర్మెన్ ప్రసాద్ మాట్లాడుతూ మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా పబ్బతి చంద్రశేఖర్ రైతుల సమస్యలను తెలుసుకొని రైతుల అభివృద్ధికి కృషి చేయాల న్నారు. భవిష్యత్తులో ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పత్తిరాజాగారి కృష్ణమూ ర్తి, శ్రీసాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్స్ పబ్బతి సత్యనారాయణ, చిందుకూ రు సుధాకర్, మెంటా ప్రసాద్, కొప్పరపు సురేష్, నాగరాజ పాల్గొన్నారు.

## ప్రజలకు వైద్య సేవలందించాలి

ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రతి ఒక్కరికీ చేరాలి

– డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి

కాశినాయన, అక్టోబరు 25 ప్రభాతవార్త :



మండలంలోని నరసాపు రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడ్డమాను హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నందు ప్రజా ఆరోగ్య సమస్యలపై డిఎంహెచ్ వో డా॥ చంద్రహాస రెడ్డి ప్రజల కు మెరుగైన వైద్య సేవలందిం చాలని డాక్టర్లకు, ఏఎన్ ఎంలకు సూచించారు. అనంతరం డా॥ చంద్రహాస రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో 104 డాక్టర్లు పాల్గొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని, వ్యాధులు ఉన్న ప్రజలను ఈ ఫ్యామిలీ కాన్సెప్ట్‌లో భాగంగా చికిత్సలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. వడ్డమాను గ్రామం, చిన్నాయపల్లె, వడ్డమా ను హరిజనవా డ, సిద్దాయపల్లి, వంకమర్రి గ్రామాలను, గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను డా॥ చంద్రహాసరెడ్డి అడిగి తెలుసుకొని, అవసరమైన వైద్య సేవల ను పలువురికి అందించడం జరిగింది.కార్యక్రమంలో 104 డా॥ శివ కల్పన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నరసింహులు, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి చంద్ర హాస రెడ్డి పర్యవే క్షించారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని వైద్యాధికారులు వైద్య సేవలు క్రమం తప్పకుండా పేషెంట్లను పరిశీలించాలని, ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో 14 రకాల డయాగ్నోస్టిక్ పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయ న్నారు. కార్యక్రమంలో సచివాలయం అబ్జర్వర్ రాఘవరెడ్డి, ఏఎన్ఎం వరమ్మ, కంప్యూ టర్ ఆపరేటర్ ఆసీద్ బాష, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మెన్

బద్వేలు అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :



దీపావళి పండుగను పు రస్కరించుకొని ఎమ్మెల్యే డా॥ సుధ, ఎమ్మెల్సీ డి.సి.గోవిం దరెడ్డితో పాటు పలువురు నా యకులను మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల మాలలతో సత్కరించి స్వీట్ బాక్సు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గ ప్రజలందరూ దీపావళి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవడం సంతోషకరం అన్నారు. కరోనా మహమ్మారి వలన గత 2 సంవత్సరాలపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా దీపావళి పండుగ జరుపుకోలేని పరిస్థితి ఏర్పడడం వలన ఈ సంవత్సరం దీపావళి పండుగ బద్వేలు ప్రాంతంలో అంబరాన్నంటిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో పాటు పలువురు నాయకులకు వారు దీపావళి శుభాకాంక్ష లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూపరాంపేట శివాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ మడకల రఘురామిరెడ్డి, నాగం మురళీధర్ రెడ్డి, చిట్టిబోయిన చెన్నయ్య, ఆదూరి రవి శంకర్ రెడ్డి, నాగం పుల్లారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## పంటనమోదును తనిఖీ చేస్తున్న వ్యసాయశాఖ

రాజుపాళెం, అక్టోబరు 25, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొర్రపాడు గ్రా మంలో మంగళవారం ఏడిఏ క్రిష్ణమూర్తి గ్రామవ్యవసాయశాఖ సహాయకులు ఝాన్సీ చేసిన పంటలనమోదును తనిఖీ చేశా రు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఖరీఫ్ కాలంలో రైతులు సాగుచేసిన పంటలు నమోదు కార్యక్ర మం సక్రమంగా జరిగినది లేనిది ప్రభుత్వం గ్రామలవారిగా కొన్ని సర్వేనంబర్లను సూచించి వాటిలో రికార్డులలో చేసిన నమోదు,ఆరైతు ఆయా సర్వేనంబర్లలో సాగుచేసిన పంట ఉన్నదిలేనిది రేఖాంశ,అక్షాంశల ప్రకారం నిజమా కాదాఅని నిర్ణయించిన సర్వే నంబర్లను పరిశీలించి నివేదికలను ప్రభుత్వంనకు పంపుతామ న్నారు.తప్పులు చేసినా,పొరపాటుగా నమోదు చేసినా వారిపైన శాఖాపరమున చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని తెలుపుతూ,ప్రతి రైతు సాగుచేసిన పంటను పొలం గట్టు తొక్కి రెవిన్యూ అధికారుల సహాయంతో నమోదు జరిగేవిధంగా చూసేందుకే ఈప్రక్రియ అని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో జిల్లా కలెక్టర్ స్థాయినుండి జెడిఏ, ఏడిఏ,ఏఓ ఇతర అధికారులు వారికి కేటాయించిన గ్రామాల లో తనిఖీలు చేస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ శివరామక్రిష్ణారెడ్డి, వ్యవసాయహాయకులు ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌ను సత్కరించిన మార్కెట్ యార్డు డైరెక్టర్

బద్వేలు అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :



దీపావళి పండుగ సంద ర్భంగా మార్కెట్ యార్డు డైరె క్టర్ పబ్బతి చంద్రశేఖర్, శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్స్ పబ్బతి హజరత్, సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి సురేంద్ర బాబు, సత్యనారాయణ, బచ్చు సురేష్ బాబు, పబ్బతి చక్రపాణి, జొన్నలగడ్డ శ్రీధర్, బైసాని కార్తీక్‌తో పాటు పలువురు ఆర్యవైశ్యులు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణాను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల మాలలతో సత్కరించి స్వీట్ బాక్సు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ మాట్లాడుతూ అజ్ఞానా న్ని పారద్రోలి విజ్ఞానానికి ప్రతీక వెలుగు అని, చెడుపై మంచి సాధించిన విజ యం దీపావళి అని ఇలా చెప్పుకుంటూ పోతే దీపావళి పండుగకు అనేక ప్రత్యే కతలు ఉన్నాయన్నారు. అలాంటి ఈ పండుగ మండల వ్యాప్తంగా దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. కరోనా మహమ్మారి కారణంగా గత 2 సంవత్స రాలు పండుగలపై మక్కువ కోల్పోయిన ప్రజలకు ఈ దీపావళి పండుగ ఊరట ఇవ్వడంతో పిల్లలు, పెద్దలు, వృద్ధులు, మహిళలు వయసుతో నిమిత్తం లేకుండా ఉల్లాసంగా, ఉత్సాహంగా బాణసంచా కాలుస్తూ దీపావళి పండుగ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ కమిటీ సభ్యులు ఉరి మి సుబ్బారావు, భూపాలం నాగరాజారావు, మాలేపాటి వెంకటేశ్వర్లు, చిన్ని నర సింహ, దిండుగుర్తి సుబ్బరాయుడు, చాటకొండు నాగేశ్వరరావుతో పాటు పలువు రు ఆర్యవైశ్యులు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సాయి కృష్ణాను శాలువా, పూల మాలలతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మిస్సింగ్ కేసులను ఛేదించిన బద్వేలు పోలీసులు

సీఐ, ఎస్ఐలను అభినందించిన డిఎస్పీ

బద్వేలు అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :



ఈ నెల 13వ తారీఖున ఉప్పతివారిపల్లె గ్రామానికి చెంది న సంజన అనే విద్యార్థినితో పా టు, 17వ తేదీన బద్వేలు మం డలం పుట్టాయపల్లె గ్రామానికి చెందిన హస్తవరం శ్రీనివాసులు అనే విద్యార్థి కన్పించకుండా పో యిన సంఘటనలు చోటు చేసుకోవడంతో డిఎస్పీ వంశీధర్ గౌడ్ ఆదేశాల మేరకు బద్వేలు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ హనుమంత్ నాయక్, ఎస్ఐలు కత్తి వెంకట రమణ, శ్రీకాంత్, చంద్రశేఖర్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బంది విద్యార్థుల ఆచూకీ కోసం నిరంతరాయంగా పలు ప్రాంతాలలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మిస్ అయిన వెంకట సంజన అనే విద్యార్థిని నెల్లూరు నుండి విజయవాడకు బస్సులో వెళ్ళినట్లు సీసీ పుటేజీలో గుర్తించిన అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకటరమణ వెంటనే విజయవాడకు చేరుకొని వెంకట సంజన ఆచూకీని కనుగొన్నారు. అలాగే హస్తవరం శ్రీనివాసులు పోరుమామిళ్ళ లోని ఒక హోటల్‌లో పని చేస్తున్నట్లు సమాచారం రావడంతో వెంటనే సీఐ హనుమంత్ నాయక్, ఎస్ఐ చంద్రశేఖర్ అక్కడికి చేరుకొని శ్రీనివాసులును గుర్తిం చి తల్లిదండ్రులకు అప్పచెప్పారు. ఎట్టకేలకు విద్యార్థు ల ఆచూకీ గుర్తించి మిస్ అయిన విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అప్పచెప్పడంతో పలువురు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డిఎస్పీ వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో ఇటీవల కాలంలో విద్యార్థుల పట్ల పలు రకాల వదంతులు వస్తున్నాయని, అటువంటి మెసేజ్‌లు ప్రజలు నమ్మవద్దని, ధైర్యంగా ఉండాలని, ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల ధ్యేయం అన్నారు. ఎవరైనా అసత్య ప్రచారాలు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ గ్రూప్‌లలో ప్రచారాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

నందలూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్యాన్ని గ్రామీణ పేదల ముంగిట్లోకి తేవడానికి ఉద్దేశించిన ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం, ఫ్యామిలీ ఫిజీషియ న్ ప్రోగ్రామ్‌ను అందరూ సద్వి నియోగం చేసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో నెలకు 2 సార్లు ఉచిత పరీక్షలు, మందులు, ఇతర వైద్యసేవలు పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో భాగంగా పొత్తపి వైఎస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 38 రక్తపోటు, 23 మధుమేహం, 12 రక్తహీనత, 45 ఇతర జబ్బులకు రక్త పరీక్షలు, మందులు ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో పొత్తపి సర్పంచ్ విజయ్‌కుమార్, 104 వైద్యురాలు, ప్రియాంక, ఎఎన్ఎం శైలజా, సుబ్బయ్య, ఆశాలు పాల్గొన్నారు.

## సూర్యగ్రహణంతో మూతపడ్డ వెల్లాల దేస్థానం

రాజుపాళెం,అక్టోబరు25,ప్రభాతవార్త.



మండల పరిధిలోని వెల్లాలపు ణ్యక్షేత్రంలోని ఆలయాలు మంగళ వారం సూర్యగ్రహణం సందర్భంగా ఆలయకమిటి వారు, దేవాదాయశా ఖ అధికారులు ఉదయం 6 గంటలకే మూసివేసినారు. ఆగమ శాస్త్రసాంప్రదాయం ప్రకారం సూర్య గ్రహణం సందర్భంగా మూసినట్లు వేదపండితులు తెలిపారు. బుధవారం ఉదయం ఆలయశుద్ధి,సంప్రోక్షన తరువాత ఆలయాలను తెరచిన తరువాత శ్రీసంజీవరాయస్వామి, శ్రీచెన్నకేశస్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామివార్ల దర్శనం ఉంటుందని తెలిపారు.

# డిగ్రీ విద్యార్థిని మృతి కేసులో గురు మహేశ్వర్‌రెడ్డి అరెస్ట్

– అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నా : ఎస్పీ





కడప క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ జిల్లా బద్వేలు డిగ్రీ కాలేజీ విద్యార్థిని అనూష మృతికి కారణమైన గురు మహేశ్వర్‌రెడ్డిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసులో విద్యార్థిని అనూష అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయమై పలు కోణాల్లో దర్యాప్తు చేస్తు న్నామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ వి షయాన్ని వెల్లడించారు. ఈనెల 20వ తేదీన ఉద యం 10 గంటల ప్రాంతంలో బద్వేలు పోలీసుస్టేషన్ లో ఒక మిస్సింగ్ కేసు నమోదైందని, ఆ మేరకు సి బ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 23వ తేదీ సిద్దవటం పెన్నానదిలో ఒక మృత దేహం లభించిందని ఆ మృతదేహాన్ని పరిశీలించగా బద్వేలులో తప్పిపోయిన విద్యార్థిని అనూషగా విచార ణలో తేలిందని ఆమృతదేహానికి పోస్టుమార్టం అక్కడే నిర్వహించి తదుపరి విచారణ నిమిత్తం లోతైన దర్యా ప్తు కొనసాగించాలని సంబంధిత పోలీసులను ఆదేశిం చడం జరిగిందన్నారు.బద్వేలులో చదువుతున్న అనూ షకు అదే కళాశాలలో బీకాం చదువుతున్న గురుమహే శ్వర్‌రెడ్డి మధ్య పరిచయం కారణంగా వారిరువురు ఈ నెల 19వ తేదీన గురు మహేశ్వర్‌రెడ్డి తన వాహ నంపై సిద్దవ టం కోటకు తీసుకెళ్లి అక్క డ 2 గంటల పాటు ఉండి మళ్లీ బద్వేలు తీసుకొచ్చి తిరిగి ఇంటికి వెళ్లారు. 20వ తేదీ గురుమహేశ్వర్‌రెడ్డి పుట్టినరోజు వేడుక సందర్భం గా ఎలాగైనా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు కళా శాలకు రావాలని అనూష ఉన్న ఇంట్లో ఉన్న సెల్‌ఫో న్‌కు గురుమహేశ్వర్‌రెడ్డి చాటింగ్ చేయడం జరిగింద న్నారు. అంతే కాకుండా తన పుట్టిన రోజు వేడుకలకు అనూష రానంటోందని ఎలాగైనా పంపించాలని అ నూష అక్కను కోరడంతో ఆమె అందుకు నిరాకరిం చిందని వీరిద్దరి మధ్య గురుమహేశ్వర్‌రెడ్డి, అనూష అక్క మధ్య 40 నిమిషాల చాటింగ్ సంభా షణ జరి గిందని ఎస్పీ తెలిపారు. 20వ తేదీ అనూష కాలేజీకి వెళ్తున్నానని చెప్పి కాలేజీకి వెళ్లకుండా బస్టాండులో బస్ ఎక్కి సిద్దవటం కోటకు వెళ్లినట్లు తెలిసిందన్నా రు. అయితే గురుమహేశ్వర్‌రెడ్డి 20వ తేదీ మధ్యాహ్నం వరకు ఉండి తన స్నేహితులతో ఓ హోటల్ వద్ద బిర్యాని పార్సిల్ తీసుకొని బద్వేలు నుంచి 8 కి.మీ దూరంలో ఓ ప్రదేశంలో తన స్నేహితులతో పుట్టిన రోజు వేడుకలు చేసుకొన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పెన్నానదిలో లభించిన అనూష మృతదేహం ఎలాంటి గాయాలు లేకపోవడంతో సిబ్బంది లోతైన దర్యాప్తు చేస్తున్నారన్నారు. అయితే గురుమహేశ్వర్‌రెడ్డికి అమె మృతికి సంబంధం ఉందా లేదా అనే కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. అయితే అనూష ఒక్కరే పెన్నానది వద్దకు వెళ్లారని, గురుమహేశ్వర్‌రెడ్డిని అనుమానితునిగా భావించి రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. అనూష మృతికి ఊపిరితిత్తుల సమస్య ఉన్నట్లు తేలిందని తదుపరి ఎఫ్ఎస్ఎల్ నివేదిక కోసం అవయవాలను పంపడం జరిగిందని, నివేదిక వచ్చిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్పీ తెలిపారు. ఈకేసులో మైదుకూరు డీఎస్పీతో పాటు బద్వేలు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారని, పోలీసులు ఎలాంటి నిర్లక్ష్యం చేయలేదని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.